క్లుప్తంగా

అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కాశీబుగ్గ: పలాస మండలంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సీడీపీవో కె.పార్వతి తెలిపారు. కోటారింగ్ తాళ్లభద్ర, పెద్దపలియా, సిరిపురం, మందస మండలం పరిధిలో బలరాంపురం, బురసాయి, చాపరాయి, దలసరి, గోపుటూరు, సవరరాజపురం, సవరమధ్య, చిన్నాకింగ కేంద్రాల్లో సహాయకుల పోస్టుల భర్తీకి అర్హుల నుంచి దరఖాస్తులను కోరుతున్నామన్నారు.

108 వాహన సిబ్బందికి శిక్షణ

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి ఆవరణలో 108 వాహన సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లా ఏఈఎంఎస్ పలాస ఈవో జగన్, ఓజేటి నెయ్యిల కృష్ణ మాట్లాడుతూ.. సిబ్బంది సాంకేతికను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలాస డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఈఎంటీలు పాల్గొన్నారు.

శిశువుల వైద్యంపై అవగాహన

టెక్కలి: గర్భిణులు, నవజాత శిశువులకు అందజేసే వైద్యంపై అవగాహన పెంచుకోవాలని 108 వాహనాల ట్రైనర్ ఎస్.కృష్ణ సూచించారు. శుక్రవారం టెక్కలి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో 108 సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. టెక్కలి, పలాస డివిజన్ పరిధిలోని సిబ్బంది పాల్గొన్నారు.

ఐదు డీలర్ పోస్టులకు నోటిఫికేషన్

కంచిలి: మండలంలో ఖాళీగా ఉన్న ఐదు రేషన్ డిపోల డీలర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తహసీల్దార్ ఎస్. రమేష్‌కుమార్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సువాగడ రేషన్‌డిపో డీలర్ రాజీనామా చేయడంతో అక్కడ కొత్త డీలర్ నియామకానికి ఎస్సీ కేటగిరీ అభ్యర్థి, మకరాంపురంలో కొత్త డిపో ఏర్పాటుకు ఓసీ (మహిళ) అభ్యర్థి, పద్మతుల రేషన్ డిపో డీలర్ లేకపోవడంతో అక్కడ కొత్త డీలర్ నియామకానికి ఓసీ కేటగిరీ, జాడుపూడిలో కొత్త రేషన్ డిపో ఏర్పాటుకు బీసీ–బీ కేటగిరీ, మఠం సరియాపల్లి డీలర్ మృతిచెందడంతో అక్కడ బీసీ–డీ (మహిళ) కేటగిరీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అర్హత ఉన్నవారు ఈ నెల 21వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 27న హాల్ టికెట్లు జారీ, ఫిబ్రవరి రెండో తేదీన రాత పరీక్ష నుపలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోను, 15న మౌఖిక పరీక్షను పలాస ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పెద్దశ్రీరాంపురం డిపోలో విజిలెన్స్ తనిఖీలు

కంచిలి: పెద్దశ్రీరాంపురం రేషన్ డిపోలో విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. విజిలెన్స్ ఎస్ఐ. బి.రామారావు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. బియ్యం, పంచదార నిల్వల్లో వాస్తవానికి ఉండాల్సిన దానికంటే 179 కిలోల బియ్యం, మూడు పంచదార ప్యాకెట్లు తక్కువగా ఉన్నాయని గుర్తించినట్లు సీఎస్‌డీటీ పి.కూర్మారావు తెలిపారు. తనిఖీల్లో వీఆర్వోలు బి.శ్రీనివాసరావు, చూడామణి రెడ్డి పాల్గొన్నారు.

కంచమ్మతల్లి ఉత్సవాలకు నిర్ణయం

కంచిలి: కంచిలిలో కొలువైఉన్న కంచమ్మతల్లి అమ్మవారు గ్రామదేవత ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు చెయ్యడానికి భక్తులు నిర్ణయించారు. గ్రామస్తులంతా రైల్వేస్టేషన్ మైదానంలో శుక్రవారం సమావేశయ్యారు. ఉత్సవాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయడానికి కమిటీలను వేశారు. త్వరలో తేదీలను ప్రకటిస్తామన్నారు.

సారా కేసులో ఏడాది జైలు శిక్ష

పలాస: పెదంచల గ్రామానికి చెందిన పైల ఢిల్లమ్మకు నాటు సారా అమ్మిన కేసులో 12 నెలలు జైలు శిక్ష విధించారు. ఢిల్లమ్మ 14 లీటర్ల సారాతో 2022 జూలై 10న దొరికిపోయింది. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరు కె.కృష్ణారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆ తర్వాత కేసు విచారణలో జనవరి 2న పలాస సివిల్ జడ్జి యు.మాధురి 12 నెలల జైలు శిక్ష విధించారు. అలాగే రూ.2 లక్షలు జరిమానా విధించినట్టు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరు కె.మల్లికార్జునరావు చెప్పారు.

పది నుంచి పారిశుద్ధ్య కార్మికుల రిలే నిరాహారదీక్ష

ఇచ్ఛాపురం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల పదో తేదీ నుంచి రిలే నిరాహారదీక్ష చేపట్టనున్నట్లు ఇచ్ఛాపురం మున్సిపల్ పరిధిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు స్పష్టం చేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్‌కి నోటీసును శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు రమేష్‌పట్నాయక్, డిల్లీరావు, సంజయ్, చిరంజీవి, శ్రీకాంత్ ఉన్నారు.

ముంగిళ్లలో మురుగు!



బాలకృష్ణాపురం వీధి ముంగిళ్లలో మురుగు నీరు నిల్వ



పెద్దవీధి కాలువలో పేరుకుపోయిన చెత్త

- పట్టించుకోని పంచాయతీ అధికారులు

ఇచ్ఛాపురం రూరల్: బాలకృష్ణాపురం పంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారైంది. వీధుల్లో మురుగు నీరు పొంగి పొర్లుతోంది. ఫలితంగా దోమలు ప్రబలుతున్నాయి. డ్రైయిన్లలో పూడిక తీయక పోవడంతో అందులో చెత్తా, చెదారం తాండవిస్తోంది. అంతే కాకుండా దోమల నివారణకు పంచాయతీ అధికారులు తీసుకుంటున్న చర్యలేమీ లేవని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ పంచాయతీకి సంబంధించి షాడో సర్పంచ్ పంచాయతీ పారిశుద్ధ్యం పనులు నిర్వహిచకుండానే బిల్లులు మంజూరు చేయాలంటూ స్థానిక పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి చేస్తుండటంతో ఇక్కడ విధులు నిర్వర్తించేందుకు తాము విముఖత చూపుతున్నామని పంచాయతీ కార్యదర్శులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఆరు నెలల్లో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు ఈ పంచాయతీ బాధ్యతలు చేపట్టిన నెల, రెండు నెలల్లో విధుల నుంచి తప్పుకుంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీ విస్తీరణ అధికారి, ఎంపీడీవో స్పందించి బాలకృష్ణాపురం గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



మురుగుతో పూడికపోయిన కాలువ

రాత్రి దోమల బాధ



పగటిపూట మురుగ కంపుతో.. రాత్రి దోమల బాధతో నిత్యం నరకయాతన పడుతున్నాం. పలుమార్లు సచివాలయ సిబ్బంది దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. రోడ్ల మీదే చెత్త, చెదారం తీస్తున్నారు తప్పితే వీధుల్లో మాత్రం తీయకుండా ఇలానే వదిలేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలి.

– సందాన అమ్మన్న, బాలకృష్ణాపురం

వివక్షత లేకుండా అభివృద్ధి చేయాలి

- జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి
- టెక్కలి మండల సమావేశం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, పక్కనే ఎంపీపీ సరోజనమ్మ తదితరులు

టెక్కలి: గత వైఎస్సార్‌సీపీ పాలనలో ఎక్కడా వివక్షత లేకుండా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని.. అదే మాదిరిగా కూటమి పాలనలోనూ వివక్షత చూపకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి అన్నారు. ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ అధ్యక్షతన టెక్కలి మండల సాధారణ సర్వ సభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పల్లె పండుగ పేరుతో చేస్తున్న కార్యక్రమాల గురించి కచ్చితంగా సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులకు సమాచారం ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో జగతిమెట్ట వద్ద జగనన్న లేఅవుట్‌లో ఇచ్చిన ఇళ్ల స్థలాలపై ఇటీవల ఆక్రమాలు చోటు చేసుకుంటున్నాయని దీనిపై అధికారులు దృష్టి సారించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేసి రైతుల ఖాతాలకు పూర్తి స్థాయిలో మద్దతు ధర డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా సమావేశానికి పూర్తి స్థాయిలో అధికారులు హాజరు కాకపోవడంపై పలువురు సభ్యులు నిలదీశారు. జగతిమెట్ట జగనన్న లేఅవుట్‌లో అర్హులకు ఇచ్చిన స్థలాలను కొంత మంది ఆక్రమిస్తున్నారని ఎంపీటీసీ సభ్యుడు వాకాడ శ్రీధర్‌రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. చాకిపల్లి పంచాయతీలో చేస్తున్న అడ్డగోలు పనులపై అధికారులు వత్తాసు పలకడం మానుకోవాలని సర్పంచ్ వి.తవిటయ్య సూచించారు. గతంలో మండల పరిషత్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై చెల్లించిన డిపాజిట్‌లను తిరిగి అందజేయాలని పలువురు సభ్యులు కోరారు. అనంతరం తహసీల్దార్ దిలీప్‌చక్రవర్తి మాట్లాడుతూ.. జగతిమెట్ట జగనన్న లేఅవుట్ అక్రమాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు. చేరీవీధి లేఅవుట్‌లో ఎటువంటి ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా అక్కడ హౌసింగ్ ప్రాజెక్టు నిర్మాణం చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పి.రమేష్, ఎంపీడీవో సీహెచ్ లక్ష్మీబాయి, సర్పంచ్‌లు ఆర్.జయమోహన్, జి.మోహన్‌రెడ్డి, బి.దమయంతి, ఎం.శంకర్, కె.కామేష్, ఎస్.అప్పలస్వామి,ఎల్.సంజీవరావు, పి.మోహన్, ఎస్.బాలకృష్ణ, ఎంపీటీసీలు పి.హేమలత, జె.జయలక్ష్మి, పి.దేవి, బి.రజని, కూర్మారావు ఉన్నారు.

కక్ష సాధింపులు చేస్తే సహించేది లేదు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



కోటబొమ్మాళి మండలం యలమంచిలి పంచాయతీ మామిడివానిపేటలో బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీనివాస్

టెక్కలి: వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, సామాన్య ప్రజలపై కూటమి నాయకులు, కార్యకర్తలు కక్ష సాధింపులు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో కూటమి కార్యకర్తల దాడుల బాధితులను పరామర్శించారు. యలమంచిలి పంచాయతీ మామిడివానిపేటలో బాధితులు వీరఘట్టపు రజని కుటుంబాన్ని పరామర్శించి వారి ఇంటి పునాదుల కూల్చివేతపై వివరాలు తెలుసుకున్నారు. టీడీపీ కార్యకర్తలు, అధికారుల కక్ష సాధింపు చర్యలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్టు చెప్పారు. నర్సాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కూటమి కార్యకర్తల కక్ష సాధింపు ఆరా తీసి ధైర్యాన్నిచ్చారు. తోటాడ గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మోహన్‌రావు కుమారుడు మృతి చెందడంతో అతని కుటుంబాన్ని, సరియాబొడ్డపాడులో చాప అప్పలనాయుడు కుమారుడు మృతి చెందడంతో ఆయా కుటుంబాన్ని ఎమ్మెల్సీ దువ్వాడ పరామర్శించారు. ఎత్తురాళ్లపాడు సర్పంచ్ కాళ్ల గణపతి ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో పరామర్శించి అనారోగ్య కారణాలను తెలుసుకున్నారు. నాయకులు ఎం.భాస్కర్‌రెడ్డి, జి.నాగభూషణ్, కె.రామరాజు, గోవింద్, ఎస్.కృష్ణమూర్తి, రమణ ఉన్నారు.

ఎస్‌ఎంసీలు కీలకపాత్ర వహించాలి



మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మణరావు

కాశీబుగ్గ: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు కీలకపాత్ర పోషించాలని మందస మండల విద్యాశాఖ అధికారి ఎం.లక్ష్మణరావు అన్నారు. మండల సర్వసభ్య సమావేశ మందిరంలో ఎస్‌ఎంసీ సభ్యులకు నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. యాజమాన్య కమిటీల విధులు, బాధ్యతలను వివరించారు. పాఠశాలలో అనేక రకాలైన సమస్యలపై దృష్టి సారించి ఎన్‌రోల్‌మెంట్ పెంచడం, యవ్వన వయసులో ప్రవర్తన, పాఠశాలల ఆస్తుల సంరక్షణ, తల్లిదండ్రులతో, తోటి పిల్లలతో ఎలా ప్రవర్తించాలో అవగాహన కల్పించారు. డీఈఆర్పీ సార భాస్కరరావు, పురుషోత్తం, సీపాన సూర్యనారాయణ, 185 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్‌లు, హెచ్‌ఎంలు నగిరి తారకేశ్వరరావు, రవికుమార్, ఉమారాజు, క్రిష్ణమూర్తి, ఎర్రంనాయుడు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ

టెక్కలి: విద్యుత్ చార్జీల పెంపుపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టెక్కలి ఈఈ జి.శంకరరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల ఏడు నుంచి పదో తేదీ వరకు విద్యుత్ శాఖ ఈఈ కార్యాలయంలో రోజూ ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ప్రత్యక్షంగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభిప్రాయ సేకరణ చేస్తామని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు హాజరై తమ అభిప్రాయం తెలియజేయాలన్నారు.

క్రీడాస్ఫూర్తి అలవర్చుకోవాలి

- ఎమ్మెల్సీ నర్తు రామారావు
- నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ చాంపియన్‌గా డొంకూరు



బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. కవిటిలో రెండు రోజులు నిర్వహించిన ఇచ్ఛాపురం నియోజకవర్గస్థాయి గ్రిగ్స్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఇచ్ఛాపురం మండలం డొంకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల జట్టు గ్రూప్, వ్యక్తిగత విభాగాల్లో ఓవరాల్ చాంపియన్‌గా నిలిచింది.

కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఎమ్మెల్సీ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. అన్ని విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన జట్లు జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు తవిటయ్య, హరిబాబు, పద్మనాభరెడ్డి తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, పి.నీలాచలం ఉన్నారు.

సంక్షిప్తంగా...

నాయకుల పరామర్శ

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ గండి విశ్వశాంతి భర్త, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు గండి అప్పలరెడ్డి ఇటీవల చేతికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్, టెక్కలి జెడ్పీటీసీ సభ్యురాలు దువ్వాడ వాణి, టెక్కలి, నందిగాం ఎంపీపీలు ఆట్ల సరోజనమ్మ, ఎన్.శ్రీరామ్మూర్తితో పాటు నాయకులు పరామర్శించారు. సర్పంచ్‌లు ఆర్.జయమోహన్, జి.మోహన్‌రెడ్డి, కె.కామేష్, వార్డు సభ్యుడు పీత రమణబాబు, నాయకులు బి.ఉదయ్, పి.శ్రీనివాస్, ఎ.రాహుల్ ఉన్నారు.

కంచిలి: బాసుబంజిరి, బొనమాళి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి పరామర్శించారు. బాసుబంజిరికి చెందిన బొండాడ రామారావు, బొనమాళి గ్రామానికి చెందిన గళ్ళ సుబ్బి మృతి చెందడడంతో వారి కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలియజేశారు. మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, బొగాబెణి సర్పంచ్ గణప సింహాచలం ఉన్నారు.

ఎమ్మెల్యే పర్యటన

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధి ఎనిమిదో వార్డు నర్సిపురం కాలనీలో ఎమ్మెల్యే గౌతు శిరీష శుక్రవారం పర్యటించారు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కమిషనర్ రామారావు ఉన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

సోంపేట: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని సోంపేట సీఐ బి.మంగరాజు అన్నారు. బారువ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఎస్ఐ హరిబాబునాయుడు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన

వజ్రపుకొత్తూరు రూరల్: వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై నీహర్ అన్నారు. బైపల్లిలో వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై శుక్రవారం అవగాహన కల్పించారు. వాహనదారులు విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు.

నైపుణ్య కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కాశీబుగ్గ: పలాసలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్ సెంటర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వల్పకాలిక కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ పైల జవహర్ ఓ ప్రకటనలో తెలిపారు. మాన్యువల్ మెటల్ ఆర్క్ వెల్డింగ్/షీల్డ్ మెటల్ వెల్డింగ్ కోర్సును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. టెన్త్ ఉత్తీర్ణత, ఆపైన పాసైన విద్యార్హత కలిగిన 18–28 ఏళ్లలోపు వయసున్న పురుషులు మాత్రమే దరఖాస్తుకు అర్హులని పేర్కొన్నారు. వివరాల కోసం 63010 46329 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

టెన్త్ విద్యార్థులకు మోడల్ పేపర్ల పంపిణీ

వజ్రపుకొత్తూరు: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గోవిందపురం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మోడల్‌పేపర్ బుక్స్ పంపిణీ చేశారు. హెచ్‌ఎం కె.హరిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 41 మందికి దాత చాప కారువాడు పుస్తకాలను అందించారు.

సావిత్రిబాయి పూలేకు ఘనంగా నివాళి

ఉపాధ్యాయినులకు సావిత్రిబాయి పూలే ఆదర్శప్రాయురాలని వక్తలు అన్నారు. సంఘ సంస్కర్తగా, తొలితరం మహిళా ఉపాధ్యాయినిగా దేశప్రజల మన్ననలు అందుకున్న పూలే సామాజిక సేవలు ప్రశంసనీయమన్నారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను పాఠశాలల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలకు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయినులను సత్కరించి గౌరవించారు. సావిత్రిబాయి పూలే వేషధారణలో విద్యార్థినుల అలరించారు.

–సాక్షి నెట్‌వర్క్



కంచిలి: పెద్దశ్రీరాంపురం పాఠశాల వద్ద 50 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: మంచినీళ్లపేటలో టీచర్‌ను సత్కరిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: ఉదయపురం యూపీ స్కూల్‌లో టీచర్లను సత్కరిస్తూ..



కవిటి: కొత్తపుట్టుగలో టీచర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కె.ప్రకాష్



టెక్కలి: మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ సుధారాణి, సిబ్బంది



కాశీబుగ్గ: పలాస డిగ్రీకళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి



కంచిలి జెడ్పీ ఉన్నత పాఠశాలలో టీచర్లకు సత్కారం



సోంపేటలోని మహాత్మాజ్యోతీరావు పూలే చిల్డ్రన్స్ పార్క్ ఆవరణలో బీసీవెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..



ఇచ్ఛాపురం: మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో టీర్లను సన్మానిస్తున్న సిబ్బంది



సంతబొమ్మాళి: లక్ష్మీపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధాయ్యినులను సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు



ఇచ్ఛాపురం రూరల్: ఇన్నేశుపేట ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు



కవిటి: జగతిలో జరిగిన ఉపాధ్యాయినుల సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బి.అశోక్



మొక్కలు నాటివేత..

మొక్కలు పెంపకాన్ని బాధ్యతగా చేపట్టాలని కంచిలి మండలం బూరగాం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమేశ్వరరావు అన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం చేస్తాయని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

–కంచిలి



వ్యసనాలకు దూరంగా ఉండాలి..

చెడు వ్యసనాలు, సైబర్ నేరాలకు ప్రజలు దూరంగా ఉండాలని టెక్కలి సీఐ ఎ.విజయ్‌కుమార్ అన్నారు. గురువారం రాత్రి టెక్కలి మండలంలోని వెంకటాపురంలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టిసారించాలన్నారు. సైబర్ నేరాలు పెరిగుతున్న నేపథ్యంలో సెల్‌ఫోన్‌లలో అనవసర యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దని సూచించారు.

–టెక్కలి రూరల్



స్టడీ మెటీరియల్ పంపిణీ

కవిటి మండలం రాజపురంలో సోంపేటకు చెందిన శ్రీశయన చైతన్య దీపిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. బాలుర ఉన్నత పాఠశాల, బాలికొన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్‌లలో చదరువుతున్న శ్రీశయన సామాజిక వర్గానికి చెందిన పిల్లలక వీటిని అందజేశారు. సంస్థ అధ్యక్షులు దేవాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శి దుద్ది వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

–కవిటి